19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 03 ఏప్రిల్ 2025 పేజీలు : 8

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 2 :** జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

### ఉపాధి హామీ
## కూలీలకు కూలీరేటును పెంచాలి

◆కూలీలకు ప్రత్యేకంగా వేసవి భత్యం కల్పించాలి
◆మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



చురకలు ప్రతినిధి జగిత్యాల, ఏప్రిల్ 2 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు కూలీరేటును పెంచాలని, కూలీలకు ప్రత్యేకంగా వేసవి భత్యం కల్పించాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేశంలోని గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో 2005లో నాటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి నిరుపేద కూలీలకు ఉపాధి భరోసా కల్పించారన్నారు. ఉపాధి పని దినాలను 100 నుండి 150కు పెంచాలని, రోజువారి కూలీ రేటును 400లకు పెంచాలని, ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు రూ.300 కూలీరేటు చెల్లిస్తుందని, ప్రస్తుతం రూ.7 కూలీరేటు పెంచి రూ.307 కూలీరేటు చెల్లిస్తుండడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మార్చి, ఏప్రిల్, మే నెలలకు వేసవి 2లో

## హత్య కేసులో నిందితుల అరెస్టు

◆పది నెలల తర్వాత లై డిటెక్టర్ టెస్ట్ ద్వారా హత్య కేసులో నిందితుల గుర్తింపు
◆వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ రఘుచందర్



**చురకలు విలేకరి, బీర్ పూర్, ఏప్రిల్ 2 :** హత్య కేసులో నిందితుల అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు,పది నెలల తర్వాత లై డిటెక్టర్ టెస్ట్ ద్వారా హత్య కేసులో నిందితుల గుర్తించామని జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తెలిపారు. బుధవారం డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం 14-06-2024న బీర్పూర్ గ్రామ శివారులో రోళ్ల వాగు దగ్గర ఒక గుర్తు తెలియని వ్యక్తిని పెట్రోల్ పోసి నిప్పంటించి కాల్చి చంపారని, అప్పటి బీర్పూర్ పంచాయితీ కార్యదర్శి పుర్రే చిన్న నర్సయ్య బీర్పూర్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని, దర్యాప్తులో భాగంగా మొదట అనుమానంతో మృతుడి కుటుంబసభ్యులైన చిన్న కుమారుడు అంకం సాయి కుమార్, అతని భార్య అంకం అరుణకు మృతదేహాన్ని చూపించినా కానీ వారు ఆ శవం అతనిది కాదని ఒక అనాధ శవంలాగా వదిలేసి వెళ్ళిపోయారని తెలిపారు. ఆ తర్వాత మృతుడి యొక్క ఎముక భాగాలను డి ఎన్ ఏ పరీక్ష నిమిత్తం ఎఫ్ఎస్ఎల్, హైదరాబాద్ కు పంపి, చనిపోయిన వ్యక్తి అంకం లక్ష్మీనారాయణ, తండ్రి పేరు రాజం, 55 సంవత్సరాలు, నర్సింహులపల్లి గ్రామం గా గుర్తించి, ఈ విషయం నిందితులకు తెలియచేసినా కానీ వారిలో ఎలాంటి భాద లేకపోవడం, మృతుడికి హిందూ సాంప్రదాయం ప్రకారం జరిపించాల్సిన కర్మ కాండలు జరిపించకపోవడంతో, మృతుడి చిన్న కుమారుడు అంకం సాయి కుమార్, అతని భార్య అంకం అరుణ ప్రవర్తన పై అనుమానం ఉండటంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించామని తెలిపారు. మొదట వారు నేరం అంగీకరించక పోవడంతో, ఈ వారికి ఎఫ్ఎస్ఎల్, హైదరాబాద్ లో అందుబాటులో ఉన్న ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం పాలిగ్రాఫ్ (లై డిటెక్టర్) టెస్ట్ కు మృతుడి చిన్న కుమారుడు అంకం సాయి కుమార్ మరియు భార్య అంకం అరుణ ను పంపి ఆ టెస్ట్ ఫలితాల ద్వారా అంకం లక్ష్మీనారాయణను హత్య చేసింది వారేనని నిర్ధారించుకొని బుధవారం నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా, నిందితులు అంకం సాయికుమార్ తన తండ్రి అంకం లక్ష్మీనారాయణ రోజూ తాగి వచ్చి, ఏ పని లేకుండా గొడవ చేస్తున్నాడని ఉద్దేశంతో, మృతుడి కొడుకు, అతని భార్య ఇద్దరు కలిసి చంపి పెట్రోల్ పోసి నిప్పంటించి కాల్చారని నేరం ఒప్పుకోగా వారిని బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామన్నారు. ఈ కేసు ధర్యాప్తు అధికారిగా పరిశోధించిన జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై. కృష్ణారెడ్డిని జగిత్యాల డిఎస్పి రఘుచందర్ అభినందించారు

### కళకు వన్నె తెచ్చిన అల్ఫోర్స్ గర్ల్స్ ఇ-టెక్నో స్కూల్
## ప్రథమోత్సవ్ వార్షికోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 2 :** విద్యార్థులకు కళల పట్ల ఆసక్తి కలిగించాలని మరియు వాటిలో పాల్గొనటానికి ప్రోత్సాహం అందించి సమాజం పట్ల పట్టు సాధించే విధంగా ప్రణాళికలను రూపొందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో "ప్రథమోత్సవ్" పేరుతో నిర్వహించి నటువంటి అల్ఫోర్స్ గర్ల్స్ ఇ-టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు సంప్రదాయాన్ని పాటిస్తూ సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని ఆచరించి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకగా కార్యక్రమాన్ని విద్యార్థుల కేరింతల మధ్య అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్నటువంటి విషయాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా సాధన చేస్తూ విశ్లేషిస్తూ వివిధ విషయాలలో పట్టు సాధించి సమాజంలో అత్యుత్తమంగా స్థిరపడాలని సూచించారు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విశేషంగా కృషిచేసి వారికి మంచి పేరు తీసుకురావాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో గత 35 సంవత్సరాలుగా విద్యా రంగా అభివృద్ధికై ఎనిలేని కృషి చేస్తున్న దని 2లో

## ఎల్ఆర్ఎస్ రిబేటు సదుపాయం గడువు పొడిగింపు

◆ఏప్రిల్ 30 వరకు చెల్లింపులకు అవకాశం
◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 2 :** అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణ, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ సదుపాయాన్ని పొడిగించిందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. మార్చి 31వ తేదీ నాటితో ఈ గడువు ముగియగా, ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్ గడువును ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగించిందన్నారు. జిల్లాలోని అర్హులైన వారందరూ ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్.ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించుకోవచ్చని సూచించారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఏప్రిల్ 30వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అనేక మంది తమ ప్లాట్లను, అనధికార లే ఔట్లను రాయితీతో కూడిన రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకున్నారని కలెక్టర్ వెల్లడించారు. వివిధ కారణాల వల్ల రెగ్యులరైజేషన్ చేసుకోలేకపోయిన వారి కోసం మరో అవకాశం కల్పిస్తూ రాయితీ సదుపాయం గడువును ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించిందన్నారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి, అందులో 10 శాతం 2లో

## ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 2 :** పేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం మెట్ పల్లి పట్టణంలో బిజెపి శ్రేణులు భారత ప్రధాని నరేంద్రమోడి, నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు యాదగిరి బాబు మాట్లాడుతూ గత ఆరేళ్లుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలువాలనే ఉద్దేశ్యంతో ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం చారిత్రాత్మకమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డెపల్లి శ్రీనివాస్, దోనికెల నవీన్, గుంటుక సదాశివం, వెంకట్రెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్, విజయ్, సత్యనారాయణ, అశోక్, శ్రీకాంత్, అనిల్, ఆనంద్, నర్సయ్య, రమేష్, విజయ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీఈవోను సన్మానించిన పిఆర్టీయూ నాయకులు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 2 :** పదో తరగతి పరీక్షలను విజయవంతంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం జిల్లా పిఆర్టీయూ అధ్యక్షుడు బోయినిపెల్లి ఆనందావు, ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్ నాథ్ రెడ్డిలు జిల్లా విద్యాధికారి కె.రామును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్టీయూ ఆధ్వర్యంలో డీఈవో కె.రామును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కన్నవేని మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహనా




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 2 :** సైబర్ జాగ్రత్త దివస్ లో భాగంగా బుధవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ సెల్ డిఎస్పి డివి రంగారెడ్డి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ ఎన్.కృష్ణ గౌడ్, సుప్రియలు స్థానిక గీతా విద్యాలయం హై స్కూల్లో విద్యార్థులకు ఆన్ లైన్ బెట్టింగ్స్, ఐపీఎల్ టికెట్స్ మోసాలు గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ, ఇతర సమాచారం అడిగితే చెప్పవద్దని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఇతరులకు అవగాహనా కల్పించాలని, ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో, సైబర్ సెల్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఐపిఎల్ మ్యాచులు జరుగుతున్న నేపథ్యంలో కొందరు సైబర్ నేరాలగాళ్ళు ఉచితంగా ఐపిఎల్ మ్యాచ్ టికెట్లు అని, బెట్టింగ్ పెట్టాలని ప్రకటనలు పంపిస్తారని వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.

## ఎల్ఆర్ఎస్ రిబేటు సదుపాయం గడువు పొడిగింపు

**మొదటి పేజీ తరువాయి...** ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ఫ్లాట్లను క్రమబద్ధీకరించుకునే వెసులుబాటు ఉందని కలెక్టర్ సూచించారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరగదని, దీనిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన వారందరు ఈ నెల 30వ తేదీ లోపు క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ప్రభుత్వం పొడిగించిన రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ఉపాధి హామీ కూలీలకు కూలీరేటును పెంచాలి

**మొదటి పేజీ తరువాయి...**భత్యం చెల్లించాలని, ఇప్పటికే హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో రూ.400 కూలీరేటు అందిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో సైతం ఉపాధి హామీ కూలీలకు రూ.400 రోజువారి కూలీరేటు అందించేలా కేంద్రానికి నివేదించాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీలకు ఆర్థికభరోసా కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా నెలకు రూ.1000 చొప్పున ఏడాదికి రూ.12 వేల ఆర్థికసాయం అందిస్తుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేసవి భత్యం కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, గుంటి జగదీశ్వర్, రాధాకిషన్, రఘువీర్ గౌడ్, ముకేష్ ఖన్నా, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కళకు వన్నె తెచ్చిన అల్ఫోర్స్ గర్ల్స్ ఇ-టెక్నో స్కూల్

# ప్రథమోత్సవ్ వార్షికోత్సవ వేడుకలు

**మొదటి పేజీ తరువాయి...**



మరియు విద్యార్థులకు అన్ని రకా లుగా వసతులను కల్పించి విజేతలుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పడంలో ఎటు వంటి అతిశయోక్తి లేదని చెప్పారు.ప్రతి విద్యార్థి సమాజంలో పై చేయి సాధించేందుకు కృషి చేయాలని చెప్పారు.వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు నిర్వహించినటువంటి వివిధ పోటీ పరీక్షలలో , ప్రతిభాపాటవ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతు లను ప్రధానం చేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు నాటికలు ఆలోచింపచేసాయి .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఏసిటిఓ పదవి విరమణ కార్యక్రమంలో

# వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ శశిధరచారి




**చురకలు విలేఖరి,కరీంనగర్, ఏప్రిల్ 2 :** కరీంనగర్ పట్టణంలో బుధవారం రోజు ప్రకృతి హోటల్లో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన కరీంనగర్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ కార్యాలయములో అసిస్టెంట్ మేనేజర్ గా పని చేస్తున్న సాయిలు పదవి విరమణ కార్యక్రమానికి సభాధ్యక్షులు జి బిక్షపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వరంగల్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ శశిధరచారి కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ ఇన్చార్జ్ ఏ రవికుమార్ డిప్యూటీ కమిషనర్ మధుసూదనాచారి తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఉపాధ్యక్షులు జి ప్రభాకర్ జాయింట్ కమిషనర్ కార్యాలయంలో మేనేజర్ మాదయ్య సమక్షంలో జరిగిన సాయిలు పదవి విరమణ కార్యక్రమంలో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ సాయిలు 33 సంవత్సరాలు వాణిజ్య పనుల శాఖలో జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుండి ఎ సి టి ఓ స్థాయి వరకు పని చేస్తూ పదవి విరమణ పొందిన సందర్భంగా ఆయనకు ఉద్దేశించి మాట్లాడుతూ మొట్టమొదటిసారి సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసి 1994 సంవత్సరంలో వాణిజ్య పనుల శాఖలో పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటివరకు వాణిజ్య పనుల శాఖలో పని చేస్తూ ఎంతో మంచి పేరు గుర్తింపు పొందిన వ్యక్తి సాయిలు ఇలాంటి వ్యక్తి ఈరోజు పదవి విరమణ పొందటం చాలా బాధాకరమైన విషయం మరియు ఒక దిక్కు సంతోషం ప్రతిరోజు విధి నిర్వహణలో చాలా మంచిగా పని చేస్తూ అందరి అందరి మనను పై అధికారుల నుండి కింది ఇస్తాయి ఉద్యోగుల తోటి పేరు అయినటువంటి వ్యక్తి సాయిలు అలాగే వరంగల్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పన్నుల శాఖ నోడల్ జాయింట్ కమిషనర్ శశిధరచారి మాట్లాడుతూ వాణిజ్య పనుల శాఖలో నూతనముగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులు క్రమశిక్షణతో పనిని నేర్చుకోవాలి సర్వీసెస్ రూల్స్ తెలుసుకోవాలి ప్రభుత్వ ఖజానాకు రెవెన్యూ తేవడానికి ముఖ్యపాత్ర పోషించి రాబోయే తరాలలో మీయొక్క బాధ్యత మరింత ఉండాలని వారందరినీ సూచించారు కమిషనర్ కార్యాలయంలో మూడు రోజులు మీకు ఇస్తున్న ట్రైనింగ్ ను మంచిగా పొంది సద్వినియోగం చేసుకొని సీనియర్ ఉద్యోగుల యొక్క సర్వీసెస్ కు సంబంధించిన అనుభవాలను వారి ద్వారా తెలుసుకొని వారు ఎలా పని చేస్తున్నారు మీరు కూడా వారి వద్దకు కూర్చుని పనులు నేర్చుకున్నట్లయితే మీకు రేపటి రోజు భవిష్యత్తు ఉంటుంది అని వారికి సందేశం ఇస్తూ సాయిలు అనే వ్యక్తి నాకు 36 సంవత్సరాల నుండి పరిచయం ఉన్న వ్యక్తి అలాంటి వ్యక్తి మేము గతంలో సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో పరిచయం మరియు సాయిలు యొక్క పదవి విరమణ కార్యక్రమానికి నన్ను పిలవటం ఈ కార్యక్రమంలో నేను హాజరవటం నాకు పరిచయం ఉన్న వ్యక్తి నా చేతుల మీద నుండి సన్మానం పొంది ప్రశాంత వాతావరణంలో పదవి విరమణ పొందటం చాలా సంతోషమని శశిధరచారి అన్నారు కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ ఏ రవికుమార్ మాట్లాడుతూ నా కార్యాలయంలో ఏది ఉన్నా కూడా ఏ పని పెండింగ్ పెట్టకుండా ఎప్పటిది అప్పుడు చేసి నా యొక్క కార్యాలయంలో చాలా మంచి పేరు గాంచిన వ్యక్తి సాయిలు అని ఆయన అన్నారు ఈ సందర్భంగా తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు జి ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో నేను ఈ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేసినప్పుడు సాయిలు సీనియర్ ఉద్యోగి ఉన్నప్పటికీ కూడా నా దగ్గర ఉండి ఎంతో మంచి పని నేర్చుకొని నాకు పూర్తిగా అప్పుడు సహాయ సహకారాలు అందించిన వ్యక్తి సాయిలు అని చెప్పుతూ ఆయనకు శాలువాతో పుష్పగుచ్చాలతో సన్మానం చేసినారు కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ టి సి టిఎన్జీవో అధ్యక్షులు జి బిక్షపతి మాట్లాడుతూ నాకు సాయిలు 20 సంవత్సరాల నుండి పరిచయం ఉన్న వ్యక్తి చాలా సౌమ్యుడు ఉద్యోగుల బాధ్యులతోపాటు తన కుటుంబంలో తల్లితండ్రులను కంటికి రెప్పల కాపాడుకున్నాడు అలాంటి వ్యక్తి సాయిలు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు జగన్మోహన్ రెడ్డి, మహమ్మద్ సలావుద్దీన్, మహమ్మద్ భారీ,శంకర్ ఎన్వి రమేష్,వెంకటరమణ, సునీత, రజిత అనిల్ రావు గజిటెడ్ అధికారుల సంఘం ఉపాధ్యక్షులు కొండారెడ్డి ఉద్యోగుల సంఘం నాయకులు రామస్వామి ఆర్ శ్రీనివాస్ తో పాటు వారి కుటుంబ సభ్యులు ఉద్యోగ కుటుంబాలకు సంబంధించిన వారందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సాయిలుకు ఘనముగా సన్మానం చేసినారు.



# హెచ్సీయూ విద్యార్థులపై లాఠీచార్జీని ఖండిస్తున్నాం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 2 :** పచ్చని అడవిని నాశనం చేయవద్దని నిరసనకు దిగిన హెచ్సీయూ విద్యార్థులపై లాఠీచార్జీని ఖండిస్తున్నామని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన ప్రజాపాలన కాదని, ప్రజలను, మూగజీవాలను హింసించే పాలన అని విమర్శించారు. పచ్చని అడవిని నాశనం చేయవద్దని నిరసన చేపడుతున్న హెచ్సీయూ విద్యార్థులపై లాఠీచార్జీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రకృతి, వన్యప్రాణులను సంరక్షించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. రూ.40 వేల కోట్ల విలువైన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అమ్మితే తెలంగాణ ప్రజలు ఊరుకోరని, 16 నెలల రేవంత్ రెడ్డి పాలనలో విధ్వంసం.తప్పా అభివృద్ధి జరగలేదన్నారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్న రాహుల్గాంధీకి హెచ్సీయూలో కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లతో చేస్తున్న విధ్వంసం కన్పించడం లేదా అని ప్రశ్నించారు. హెచ్సీయూలో బుల్డోజర్లు అడవిని పెకిలిస్తుంటే వన్యప్రాణులు అరుస్తున్న దృశ్యాలు చూస్తుంటే మనస్సు చలించి పోతుందని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి భూముల విక్రయాన్ని నిలిపి వేయాలని డిమాండ్ చేశారు.

# నాగారంలో ఉచిత పశువైద్య శిబిరం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 2 :** ధర్మపురి మండలం నాగారం గ్రామంలో బుధవారం ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ ఆధ్వర్యంలో ధర్మపురి వెటర్నరీ డిపార్ట్మెంట్ వారి సహకారంతో ఉచిత పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 136 పశువులకు పరీక్షలు నిర్వహించి, పశువులకు చూడి (గర్భనిర్ధారణ) పరీక్షలు,కట్టు నిల్వకపోవడం సమస్య లకు,గర్భకోశ సంబంధిత వ్యాధులకు చికిత్స ,కట్టుకు రాని పెయ్య లకు పరీక్షలు,వివిధ రకాల వ్యాధులకు చికిత్స, దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. రైతులకు సబ్సిడీ ధరలో పశుగ్రాస విత్తనాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి డా . దుంపల వేణుగోపాల్, పాడి రైతులకు పశు పోషణ, పశుగ్రాస పెంపకం ఉపయోగాలు ,ఖనిజ లవణ మిశ్రమం ఆవశ్యకత,అధిక పాల దిగుబడి రావడానికి అనుసరించాల్సిన యజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు మరియు ఇతర ఆరోగ్య సమస్యలు కలిగిన పశువులను పరీక్షించి ఉచితముగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, పాలకవర్గ సభ్యులు ఎండీ.రాఫియోద్దిన్,తోట్ల రాజయ్య ,గునిశెట్టి అంజయ్య,కాశెట్టి రాజేష్, వెటర్నరీ డాక్టర్స్ దుంపల వేణుగోపాల్, వెటర్నరీ అసిస్టెంట్ ప్రశాంత్, గణేష్, ఓ ఎస్ మురళి, దేవయ్య, గోపాలమిత్ర భూమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం భాస్కర్ రెడ్డి, గడ్డం సత్యనారాయణ రెడ్డి, గడ్డం మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ పర్యవేక్షకులు జి.వెంకట నర్సయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం ఎంపిఓపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**-లోకాయుక్త జడ్జిమెంట్, జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు బేఖతర్**

**-జి.పి. నిధుల దుర్వినియోగంపై చర్యల్లో నిర్లక్ష్యం**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 2 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల పంచాయతీ అధికారి అఫ్జల్ మియా పై పలు ఆరోపణలతో బుధవారం తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఫిర్యాదు చేశారు. 2024 డిసెంబర్ 6న జారీ చేసిన లోకాయుక్త జడ్జిమెంట్ ప్రకారం బుగ్గారం సర్పంచ్ మూల సుమలత పై క్రిమినల్ కేసులు నమోదు చేయుటకు జిల్లా కలెక్టర్ గత ఫిబ్రవరి 10న మండల పంచాయతీ అధికారి బుగ్గారం ను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఏడు రోజుల్లో క్రిమినల్ కేసుల నమోదు యందు తీసుకున్న చర్యల వివరాలు తెలుపాలని జిల్లా కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు. కానీ మండల పంచాయతీ అధికారి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, కనీసం పోలీసులకు ఫిర్యాదు చేసి రశీదు కూడా పొందలేదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎంపిఓ తన యొక్క అత్యంత విలువైన విధులను, ఉద్యోగ బాధ్యతలను కూడా దుర్వినియోగం చేస్తున్నాడని ఫిర్యాదులో ఆరోపించారు. దోషులకే వత్తాసు పలుకుతూ భారీగా అవినీతికి పాల్పడి ఇలా క్రిమినల్ కేసులు నమోదుకై పోలీసులకు పిర్యాదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని మాకు అనుమానంగా ఉందని ఫిర్యాదులో చుక్క గంగారెడ్డి ఆరోపించారు. లోకాయుక్త జస్టిస్ జారీ చేసిన జడ్జిమెంట్ ను, జిల్లా కలెక్టర్ ఆదేశాల ఉత్తర్వులను కూడా ఒక గెజిటెడ్ హోదా గల ఉద్యోగి బే ఖాతరు చేయడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆయన ఆరోపించారు. ఎంపిఓ పై తగిన చట్టపరమైన, శాఖా పరమైన చర్యలు తీసుకొని, బుగ్గారం గ్రామ పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగం లో బాధ్యులైన వారందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ ను చుక్క గంగారెడ్డి వినతిపత్రం ద్వారా బుధవారం కోరారు.

# లబ్ధిదారులకు మిషన్ల పంపిణీ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 2 :** గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథకంలో భాగంగా కుమ్మర సారె శిక్షణ పొందిన 20 మంది లబ్ధిదారులకు మంజూరైన మిషన్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ ఉప్పులూటి వినయ్, జిల్లా కుమ్మరి సంఘ అధ్యక్షుడు కృష్ణ శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు మిషన్లను అందించారు. ఈ కార్యక్రమంలో మామిడిపెల్లి మహిపాల్, కోశాధికారి సిరికొండ రాజన్న, నాయకులు శంకర్, రాజేశం, శ్రీనివాస్, మొండయ్య, రమేష్, నరేష్, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన ఆర్టిసి డిపో మేనేజర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 2 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ను జగిత్యాల ఆర్టిసి డిపో మేనేజర్ కల్పన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ కల్పన ఎస్పీ అశోక్ కుమార్కు పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

**-సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలి**

**-బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్**



జగిత్యాల ప్రతినిధి : రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని వేముల సుభాష్ అన్నారు.భారతదేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తుందని జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ మంగళవారం ప్రకటనలో తెలిపారు.ముఖ్యంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా అందించే సన్న బియ్యాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏప్రిల్ 1 నుండి అందించడం గొప్ప విజయమని వేముల సుభాష్ పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదని ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు.ఇక రాష్ట్రంలో అక్రమ రేషన్ బియ్యం తంతు కనపడదని ప్రతి లబ్ధిదారుడు తనకు వచ్చిన సన్న బియ్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు.

## రాజక్కపల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 2 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లి లో బుధవారం సీసీ రోడ్డు పనులను గ్రామ స్పెషల్ ఆఫీసర్, తహశీ ల్దార్ శేఖర్ ప్రారంభించారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పోచమ్మ గుడి వద్ద సుమారు రూ.10లక్షల ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు లు మెరుగు మురళి గౌడ్, బోడకుంటి రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు మేడి మల్లేష్, గుండాటి సందీప్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ జూపాక ప్రవీణ్, బీసీ సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, గుమ్మల వెంకటేష్, బొడ్డ సంతోష్,మాజీఏఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, ఏప్రిల్ 2 :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండలం చెవుల మద్ది గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని గ్రామ మహిళతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగారెడ్డి, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 2 :** రాయికల్ పట్టణంలోని గుడేటిరెడ్డి యువజన సంఘం అధ్యక్షునిగా బద్దం సంజీవ్ రెడ్డి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా వెల్మ లింబాద్రి,వెల్మ పెద్దిరెడ్డి, కోశాధికారిగా నోముల రాజేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గ, సంఘ సభ్యుల సహకారంతో సంఘం అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు అభినందించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘనంగా నివాళులు

**-సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడు**

**-ఎల్లారెడ్డిపేట మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్ జనరల్ సెక్రెటరీ పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 02 :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడని ఎల్లారెడ్డిపేట మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్ జనరల్ సెక్రెటరీ పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్‌లు కొనియాడారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలవేసి బుధవారం నివాళి అర్పించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 315 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్ , మండల జనరల్ సెక్రెటరీ పందిళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ పాపన్న గౌడ్ ప్రభుత్వం పాపన్న గౌడ్ జయంతి వర్ధంతులను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని వారన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్ రెడ్డి, గౌడ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కోల నారాయణ గౌడ్, క్యాషియర్ పందిర్లా సుధాకర్ గౌడ్, డైరెక్టర్లు పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, గంట ఎల్లయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నరస గౌడ్, పంధిర్ల లింగ గౌడ్, పందిర్ల పర్శరాములు గౌడ్, చింతకింది కిషన్ గౌడ్, గంట రమేష్ గౌడ్, గంట స్వామి గౌడ్, పరికి శ్రీనివాస్ గౌడ్, గంట సతీష్ గౌడ్, గంట దేవ గౌడ్ గంట వెంకటేష్ గౌడ్ ఆకుల అంజా గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్ని బాబు అనవేని రవి యాదవ్, ఎల్లం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం చూద్దాం రారండి

**-ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 02 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనములో ఈ నెల 6 వ తేదీన ఆదివారం పుష్యమి నక్షత్ర యుక్త మిథున అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున ఉదయం 11:15 నిమిషాలకు శ్రీ మోహన్ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన అయోధ్య పుర వాసి శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరుపబడునని సత్సంగ సధనం శ్రీ సరస్వతి గోవిందరాజుల చారి టేబుల్ ట్రస్ట్ కేంద్ర కార్యాలయం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి తెలిపారు.శ్రీ సరస్వతి గోవిందరాజుల ఆశ్రమంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరుపడను వేద బ్రాహ్మణోత్తవులు నిర్ణయించారు భక్తజనులు అదిక సంఖ్య లో పాల్గొని కళ్యాణం తిలకించి స్వామిలోరి కృపకు పాత్రులు కావాలన్నారు, భక్త జనులు హితోదికంగా ధన వస్తు రూపేనా విరాళము అందించి ఆశ్రమంలో ముందు ముందు మరెన్నో దైవ కార్యములు నిర్వహించుటకు భక్త మహాసేన సహకరించాలన్నారు.

## కిలో రేషన్ బియ్యం కోసం

# కేంద్ర ప్రభుత్వం 40 రూపాయలు ఖర్చు పెడుతుంది

**-కాంగ్రెస్ సర్కార్ పెండింగ్ లో ఉంచిన రేషన్ కార్డులను వెంటనే క్లియర్ చేయాలి**

**-బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 2 :** రేషన్ షాపుల ద్వారా పేదలకు సప్లై చేస్తున్న బియ్యం పై భారతీయ జనతా పార్టీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం ప్రతి కిలోకు 40 రూపాయలు ఖర్చు పెడుతుందని బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు.బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బుధవారం రోజున బిజెపి నాయకులు చొప్పదండి మండలంలోని రాగంపేట, ఆర్ణకొండ,కొలిమికుంట,భూపాల పట్నం తదితర గ్రామాల్లోని ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ షాపులను సందర్శించి వినియోగదారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా రాగంపేట లో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆహార భద్రత కల్పించడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నదని, ప్రతి కిలో బియ్యం పై కేంద్ర బిజెపి ప్రభుత్వం 40 రూపాయల సబ్సిడీని భరిస్తున్నదని , దీంతో తెలంగాణలో ప్రతి ఏటా రేషన్ బియ్యం పై పదివేల కోట్ల రూపాయల ను ఖర్చు చేస్తుందన్నారు.బియ్యంలో 75% సబ్సిడీ ఇస్తున్న ప్రధాన మంత్రి ఫోటో లేకుండా పావలా మాత్రమే ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలు వేసుకోవడం విడ్డూర మన్నారు.బియ్యం సరఫరాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎవరి వాటా ఎంతెంతనో రేషన్ షాపులో రేషన్ బియ్యం తో పాటు వినియోగదారులకు ఇస్తున్న రశీదులో స్పష్టంగా పేర్కొన్నారని రాష్ట్ర ప్రభుత్వం కేవలం 8 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నదనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వక పోవటం దారుణమని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేషన్ కార్డుల కోసం ఆందోళనలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా రేషన్ కార్డుల ఉసెత్తడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు, గొల్ల గట్టయ్య, మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, మాజీ సర్పంచ్ ఏలేటి తిరుపతిరెడ్డి, సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య ,బైరాగోని కిట్టుగౌడ్ సింగసాని మేకల కనకయ్య, మధుసూదన్ రెడ్డి ,ముంజాల అశోక్,మద్ది శ్రీనివాస్,జక్కుల అంజయ్య , గుండె వెంకటేష్,ఐలయ్య ,వెంకటరమణ , ఉరడి విటల్ ,కైరి రామకృష్ణ , పులి రాజయ్య, అనిల్, గసిగంటి రవి, దుర్మట్ల గంగరాజు, మునిందర్, , అయితరవేని సంపత్, గుజ్జటి కనకయ్య, భువనగిరి పోచమల్లు, వెంకటి, సందేనవేని కొమురయ్య, దాడి సురేష్, మడిపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామకళ్యాణ మహోత్సవ ఆహ్వానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 02 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ని మూడుగుళ్ల శ్రీ ఆంజనేయస్వామి ఆలయలో 6 వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టిన 24వ వార్షికోత్సవానికి రావాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆలయ కమిటీ వారు ఆహ్వాన పత్రికను బుదవారం అందజేశారు.ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు దోమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు లక్ష్మారెడ్డి, నాయకులు బండారి బాల్ రెడ్డి, గంట బుచ్చా గౌడ్, అంజిరెడ్డి,ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండాడి వెంకటరెడ్డి లకు ఆలయ కమీటీ ప్రతినిధులు మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్, గొర్రె మల్లేశం యాదవ్, పెంజర్ల రవి యాదవ్, పాటి దేవయ్య కలిసి అందజేశారు.

## చలో సుల్తానాబాద్ పోస్టర్లు ఆవిష్కరణ




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 2 :** ఈనెల 8న సుల్తానాబాద్ సాయి గార్డెన్ లో నిర్వహించతలపెట్టిన జిల్లా బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా 2వ మహాసభలను విజయవంతం చేయాలని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగులమల్యాల రామయ్య కోరారు. ఈమేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో బుధవారం చలో సుల్తానాబాద్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ డిమాండ్లతో నిర్వహించే మహాసభకు ఉమ్మడి జిల్లాలోని బ్రాస్ బ్యాండ్ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాజన్న, పట్టణ అధ్యక్షుడు రాజ్ మహమ్మద్, ఎండి సాయిబాబే సేన్, లక్ష్మీనారాయణ, రాచకొండ చందు, సోనాయి శంకర్, సోనాయి ప్రశాంత్ కుమార్, బిడుదల మల్లయ్య, కల్లేపల్లి లింగయ్య, గద్దెల రాజు, ఏదునూరి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ విజయవంతం చేయాలి



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 02 :** జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని బుదవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 4న నుండి 11 వ తేదీ వరకు ప్రతి గ్రామం నుండి పాదయాత్ర చేయడం జరుగుతుందనీ అన్నారు.కావున ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం కోరారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జి గా విచ్చేసిన కల్వల రామచందర్ , గోపు మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి,ఎండ్ సాహెబ్ హుస్సేన్, పైడి కుమార్ కలవల సదాశివరెడ్డి గట్టయ్య సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**-గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 02 :** జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ కోతిరాంపూర్ లోని గాంధీ విగ్రహం నుండి ఘనంగా ప్రారంభించి 9,10,31,32,50 డివిజన్ల మీదుగా కొనసాగించి కమాన్ కూడలి వద్ద ముగించారు.ఈ సందర్భంగా పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గాంధీ మహాత్ముడు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడై వంద సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా జైబాపు అని పార్ల మెంట్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అందుకే జై భీమ్ పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నామని రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న వారికి వ్యతిరేకంగా జై సంవిధాన్ అభియాన్ పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నామని అన్నారు.ఈ పాదయాత్రలో కరీంనగర్ నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,SC సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్,కుర్ర పోచయ్యా, గంగుల దిలీప్, కోడూరి రవీందర్ గౌడ్,మాజీ కార్పొరేటర్స్ భోమన్న, ఉమాపతి, నీతికుంట యాదన్న, సరిల్లా ప్రసాద్, బుచ్చి రెడ్డి,గంట కళ్యాణి శ్రీనివాస్,చెర్ల పద్మ, మహాదేవుని భార్గవి, వంగల సాగర్,నవాబ్ భాయ్, దన్న సింగ్, వాడే వెంకట్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, గుండటి శ్రీనివాస్ రెడ్డి,నగేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సన్న బియ్యం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 02 :** పేద ప్రజలందరు రాష్ట్ర ప్రభుత్వం అందించే సన్న బియ్యాన్ని వాడుకోవాలని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.ఈ మేరకు రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టింది కాగా కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ రేషన్ డీలర్ దుకాణాల వద్ద లబ్ధిదారు లకు సన్న బియ్యాన్ని అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం సన్నబియాన్ని అందిస్తుందని ప్రతి ఒక్క కుటుంబం దీనిని వినియోగించుకోవాలని,గత ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన రేషన్ బియ్యం పక్కదారి పట్టిందని, ఎవరు కూడా ఆ రేషన్ బియ్యాన్ని తినక పోగా అక్రమ రవాణా జరిగేది అన్నారు. ఇప్పుడు ఆ అవకాశం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క పేద కుటుంబానికి సన్నబియ్యం అందించాలని ఉద్దేశంతో ఏప్రిల్ ఒకటో తారీకు నుండి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి సీనియర్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు 8వ డివిజన్ అధ్యక్షుడు తమవేని రమేష్ యాదవ్ డిసిసి కార్యాలయ ఇన్చార్జ్ గోపు మల్లారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి సీనియర్ నాయకులు కాల్వ మల్లేశం సింగం శ్రీనివాస్ లింగయ్య చంద్రయ్య కంది అశోక్ రెడ్డి కొమురయ్య మహేష్ తదితరులు పాలుగొన్నారు.

# మండల సమైక్య నూతన అధ్యక్షులుగా గందె రజిత

**-కార్యదర్శిగా కోనేటి సప్న ఎన్నిక**



**చురకలు విలేఖరి చిగురుమామిడి ఏప్రిల్ 2 :** చిగురుమామిడి మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్లో బుధవారం ఉదయలక్ష్మి మండల సమాఖ్య నూతన కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షురాలుగా సుందరగిరి గ్రామానికి చెందిన గందె రజిత అధ్యక్షురాలుగా చిరుమామిడి మండల కేంద్రానికి చెందిన కోనేటి స్వప్న కార్యదర్శి గా, కోశాధికారిగా చిరుమామిళ్ల మండలానికి కేంద్రానికి చెందిన గొల్లపల్లి అరుణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మండలంలో 36 గ్రామఖ్య సంఘాల నుండి 12 మంది పాలకవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది అనంతరం గెలుపొందిన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మండల సమైక్య అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని వ్యక్తిగత అభిప్రాయాలు తీసుకోకుండా ఉమ్మడి నిర్ణయాలతో సమస్యను అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు పేర్కొన్నారు గెలుపొందిన అధ్యక్ష కార్యదర్శులకు నూతన కార్యవర్గానికి ఏ పీ ఎం శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గత పాలకవర్గ సభ్యులు గంధ జ్యోతి, సీసీలు సత్యనారాయణ, సంపత్, వెంకటేశ్వర్లు, వెంకట మల్లు మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# కోర్టులో హాజరైన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 2 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాంపల్లి కోర్టులో హాజరయ్యారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 2017 లో పెద్దపెల్లి జిల్లా రాఘవాపూర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో రైతుల పరిహారం కోసం మాట్లాడిన సందర్భంగా బసంత్ నగర్ పోలీసు స్టేషన్లో కేసు నమోదైన అక్రమ కేసులో బుధవారం పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు,ప్రభుత్వ సలహాదారు హర్కల వేణుగోపాల్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,టి జి ఇఆర్సి సలహాదారు శశి భూషణ్ కాచె,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్,సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,చొప్పరి సదానందం, ఉప్పట్ల శ్రీనివాస్, ఈర్ల కొంరయ్య,పోలు శివ,సెగ్గంరాజేష్, పోతరవేన క్రాంతి, ఇనుముల సతీష్ లు స్పెషల్ జేయం ఎఫ్సి కోర్టులో న్యాయ మూర్తి ఎస్.శ్రీ దేవి మందు విచారణకు హాజరైనారు.

## బిసి పోరుగర్జనలో పాల్గొన్న కరీంనగర్ బీసీ సంక్షేమ సంఘం నేతలు




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 2 :** పెంచిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని కరీంనగర్ నుండి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో ఢిల్లీకి తరలి వెళ్లి బిసి పోరుగర్జన సభలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి పరుశురాం గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి ఎస్ ఆనంద్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారాజు రాకేష్ చారి , వాయిల రాజ్ కుమార్ , మోత్కూరు శ్రీనివాస్, బోయిని ప్రశాంత్ బియ్యని తిరుపతి మహేష్ పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన 42 శాతం రిజర్వేషన్ ని జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో వెంటనే ఆమోదం తెలపి జాతి జనగణలో కులగన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.. లేదంటే గల్లీ నుండి ఢిల్లీ వరకు పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకులు తోపాటు ఎంపీలు, కేంద్ర మంత్రుల ఇండ్ల ముందు నిరాహార దీక్షలు చేపడతామని వారు తెలిపారు.ఒకవేళ ఆమోదించినట్లయితే జనం మీకు నీరాజనాలతో పాటు మంగళహారలతో స్వాగతం పలుకుతారని వారు తెలిపారు.

## కుమారుల హృదయాల్లో ఉద్యమాన్ని నింపిన చిలకమ్మా



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 2 :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిధిలోని రేగొండ గ్రామానికి చెందిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, సిపిఐ రేకొండ గ్రామ శాఖ కార్యదర్శి వల్లభాయ్ పటేల్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం పెద్ద కర్మ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రముఖ సామాజికవేత్త వలస సుభాష్ చంద్రబోస్ బోయిని చిలకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా రెండు నిమిషముల మౌనం పాటించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేద ప్రజల సమస్యల పరిష్కార సాధన కోసం ఉద్యమాలు నిర్వహించేందుకు పోరాడే ఇద్దరు కుమారులను కనడం గొప్ప విషయమని పేర్కొన్నారు పేద ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల సాధన కోసం అహర్నిశలు కష్టపడే ఉగ్గుపాల్లలో ధీరత్వం నింపిన చిలకమ్మా అని చెప్పారు కాసేపు మరణానికి సంబంధించిన విషయాలను ఇద్దరు కొడుకులతో మాట్లాడి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం , సిపిఐ మండల సహాయ కార్యదర్శి అందే చిన్న స్వామి, ఎలకపల్లి పౌల్, ఎస్ కే రఫీ కనకం, నాగయ్య, అంజయ్య, కోడి శ్రీనివాస్,భారత కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 2 :** 33కెవి లైన్ విద్యుత్తు మరమ్మత్తుల దృష్ట్యా రాయికల్ పట్టణంతో పాటు సబ్ స్టేషన్ పరిధి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్ ఏఈ తుమ్మల నవీన్ బుధవారం తెలిపారు. గురువారం 33. 11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.విద్యుత్తు అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.విద్యుత్తు మరమ్మతుల సమయంలో రైతులు, వినియోగదారులు విద్యుత్తు అధికారుల పర్యవేక్షణ లేకుండా ఏలాంటి విద్యుత్తు పనులను చేపట్టరాదన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల పండుగ

**- రజతోత్సవ మహాసభ పనుల ప్రారంభం**
**-ఎల్కతుర్తి మండలం చింతలపల్లిలో పనులను ప్రారంభించిన బీఆర్ఎస్ నేతలు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 2 :** భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్న ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావు, సభా పర్యవేక్షకులు మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంత రావు, మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, పార్టీ పెద్దలు గ్యాదరి బాలమల్లు, శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న చింతలపల్లి గ్రామ శివారు వ్యవసాయ భూముల్లో సభా వేదిక నిర్మాణ పనులకు కొబ్బరి కాయలు కొట్టారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమ కొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ...తెలంగాణ స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పడిన పార్టీ నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన, త్యాగాలు చేసిన నాయకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర అబివృద్ధి ప్రదాత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు 14 ఏండ్లు తెలంగాణ కోసం కొట్లాడిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ సాధించిన తెలంగాణను దేశంలోనే నంబర్ 1గా నిలిపిన నాయకుడు కేసీఆర్ గారు, 10 తెలంగాణ ప్రజలకు సుపరిపాలన అందించారు. 15 నెలలుగా తెలంగాణ ప్రజల గొంతుకగా, ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ కాంగ్రెస్ అసమర్థ పాలనపై పోరాడుతుంది. తెలంగాణ కోసం కొట్లాడిన పార్టీ రజతోత్సవ వేడుకలకు వరంగల్ వేదిక కావడం సంతోషంగా ఉంది. సభను విజయవంతం చేసేందుకు కృషి చేస్తాం. లక్షలాది మంది సభకు స్వచ్ఛందంగా తరలి వస్తారు. మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ బాబు మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల పండుగను ఎల్కతుర్తి గడ్డ మీద నిర్వహించుకోవడం, ఇందుకు అవకాశం ఇచ్చిన కేసీఆర్ గారికి ధన్యవాదాలు సభను నిర్వహించు కునేందుకు అనుమతి ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు సభకు వచ్చే ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం. మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...దాదాపు 160 ఎకరాల్లో సభను నిర్వహించ నున్నాం. అందుకు సంబంధించిన పనులకు నేడు అంకురార్పణ చేశాం. 1200 నుంచి 1600 ఎకరాల్లో పార్కింగ్ ఇతర వసతులు కల్పిస్తున్నాం .5 లక్షల నుంచి 10 లక్షల మంది ప్రజలు సభకు వచ్చే అవకాశం ఉంది. ప్రజలకు కావాల్సిన వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నాం. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....కేసీఆర్ గారు తెలంగాణ ఉద్యమంలో, సాధించిన తెలంగాణ అభివృద్ధిలో ఓరుగల్లుకు ప్రముఖ పాధ్యానతను ఇచ్చారు. నాడు ఉద్యమంలో, నేడు తెలంగాణ ప్రజల కోసం ప్రతిపక్షంలోనూ ప్రజల గొంతుకై వినిపించేందుకు వరంగల్ గడ్డ వేదిక కానుంది. ఏప్రిల్ 27న నిర్వహించ నున్నాం మహాసభ పనులను సమర్థవంతం పూర్తి చేస్తాం. సభను విజయవంతం చేసేందుకు సమిష్టిగా కృషి చేస్తాం. కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్, చల్లా ధర్మారెడ్డి, శంకర్ నాయక్, మాజీ చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, వాసుదేవ రెడ్డి, సతీష్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, చింతం సదానందం, యువ నాయకులు వొడితల ఇంద్రనీల్, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సోదా కిరణ్, నాయకులు నరెడ్ల శ్రీధర్, కొండపాక రఘు, రాకేష్ రెడ్డి, పులి రజినికాంత్, జోరిక రమేష్, రామ్మూర్తి, చింతల యాదగిరి, స్థానిక ఎల్కతుర్తి నాయకులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

**-ఎమ్మెల్యే విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 2 :** పెద్దపల్లి నియోజకవర్గం ను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు బుధవారం. అన్ని రంగాల్లో సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ లో రాజీవ్ రహదారి నుండి పూసాల వరకు రూ. 1.50 కోట్లతో నిర్మించ తలపెట్టిన రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ రోడ్డు పై డివైడర్ తో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పట్టణంలో అన్ని ప్రధాన రోడ్లను, కూడలిలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. శివాలయం నుండి శాంతినగర్ వరకు, అంబేద్కర్ చౌరస్తా నుండి శాంతినగర్ వరకు రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. పూర్తి పారదర్శకంగా పనులు చేపడుతున్నట్లు చెప్పారు. పట్టణంలో రోడ్ల వెడల్పుకు సహకరించిన ఆయా ఇంటి యజమానులను ఆయన అభినందించారు. ప్రజల సౌలభ్యం కోసమే రోడ్ల వెడల్పు చేపట్టడం జరిగిందని, ప్రజలందరూ అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశంలో చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, కాంగ్రెస్ లీడర్లు బిరుదు కృష్ణ, చిలుక సతీష్, అబ్బయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఆలయాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 2. :** దేవాలయాలు ,మజీదు చర్చిలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ధర్మపురి సి ఐ రాంనర్సిం హారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట శివారు నాగపెల్లి లక్ష్మీ నరసింహాస్వామీ ఆలయంలో ఆలయ నిరవాహన కమిటీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన 6 సి సి కెమెరాలను వెల్గటూర్ ఎస్ ఐ ఉమా సాగర్ తో కలిసిఆయన ప్రారంభించారు .గ్రామాల్లోనికూడల్లు, ఆలయాలు, చర్చిలు, మజీద్ ల వద్ద సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, దీనిద్వారా అవ్వాంచనీయ సంఘటనలు, నేరాల నియంత్రణకు ఇవి దోహద పడతాయని పేర్కొన్నారు. లక్ష్మీ నరసింహాస్వామీ ఆలయ పరిసరాల్లో సి సి కెమెరాలను ఏర్పాటు చేసిన ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులను సి ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాలను క్రమబద్ధీకరించుకోవాలి




**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 2 :** రాయికల్ పట్టణ పరిధిలో రిజిస్ట్రేషన్ కలిగిన ఖాళీ, లేఅవుట్ స్థలాలను క్రమబద్ధీకరించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ బుధవారం తెలిపారు. లే అవుట్ల క్రమబద్ధీకరణ కోసం వివరాలు తెలుసుకునేందుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. 25 శాతం రాయితీ మార్చ్ 31 వరకు గడువుగా ఖాళీ స్థలాల క్రమబద్ధీకరణకు 25 శాతం రాయితీని ఏప్రిల్ 30 వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ రాయితీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సందేహాల నివృత్తికి 9493471494 నెంబర్ కు ఫోన్ చేసి విరాలు తీసుకోవాలని తెలిపారు.

## కని పెంచిన అమ్మకే అమ్మ అయ్యాడు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 2 :** అనారోగ్యంతో జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన జ్యోతి అనే మహిళకి నాలుగేళ్ల కుమారుడు అన్నీ తానయ్యాడు. ఏమి తెలియని వయస్సులో తల్లికి అన్నం తినిపిస్తూ, కాళ్లు నొక్కుతూ సపర్యలు చేస్తున్నాడు. తనను కనిపెంచిన అమ్మకే అమ్మలా మారి జాగ్రత్తగా చూసుకుంటున్నాడు. తల్లిని కంటికి రెప్పలా చూసుకుంటున్న ఈ బాలుడిని ఆసుపత్రి సిబ్బంది, స్థానికులు మెచ్చుకున్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళ్లు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 2 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు డా. గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్, సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ , సహయ బీసి అభివృద్ధి అధికారి, గౌడ సంఘ ప్రతినిధులు, బిసి,ఎస్సి, ఎస్టీ కుల సంఘాల ప్రతినిధులు, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అధ్యక్ష, ఉపాధ్యాక్షులకు అభినందనలు



**చురకలు విలేకరి గొల్లపల్లి, ఏప్రిల్ 2 :** ఇటీవల జరిగిన తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా గెలుపొందిన జగన్, ఉపాధ్యక్షునిగా గెలుపొందిన గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన రాజేశ్వర్ రెడ్డి లను బుధవారం అడ్వకేట్ పాదం తిరుపతి కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్స్, అసోసియేషన్ మాజీ కార్యవర్గ సభ్యుడు ఎజిపి వెల్ముల భరత్ కుమార్ పాల్గొన్నారు.

# పెన్షన్ బిల్లు సవరణ ఉపసంహరించాలి

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 2 :** పెన్షన్లకు కోతలు పెట్టే కేంద్ర ప్రభుత్వ పెన్షన్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరిఅశోక్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాత పెన్షన్ దారులకు హాని చేసే బిల్లు ఉపసంహరించాలి అనే విషయంలో జిల్లా స్థాయి చర్చావేదిక నిర్వహించారు. ఈ వేదికలో ప్రధాన వక్తగా టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ 2025-2026 ఆర్థిక బిల్లులో భాగంగా లోక సభలో కేంద్రం ఆమోదింప జేసుకోవడం పాత పెన్షన్ దారులకు గొడ్డలి పెట్టుగా పేర్కొన్నారు. పెన్షనర్లను పాత,కొత్త పెన్షన్ దారులుగా విడదీయడం ఈ




బిల్లులోని ముఖ్యవిషయమన్నారు. ఈ బిల్లులోని సవరణల ద్వారా వేతన సవరణల ఫలితంగా వచ్చే లాభాలను వేతన కమిషన్ సిఫార్సులు అమలైన తేదీ తర్వాత పదవీవిరమణ పొందిన ఉద్యోగులకే వర్తిస్తాయి. ఆ తేదీకి ముందు రిటైర్ అయిన పెన్షనర్లకు పేకమిషన్ చేసిన సిఫార్సు చేసిన లాభాలు వర్తించవు. పెన్షన్ హక్కులు, లాభాలు ఎవరికి వర్తించాలో ప్రభుత్వమే నిర్ణయిస్తుంది . పెన్షనర్లను పదవీ విరమణ తేదీ ఆధారంగా వేరు చేయడం ఆసమంజసమని గతంలో సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిందని, ఈ సవరణ బిల్లు ఆతీర్పును నిర్వీర్యం చేసేలా ప్రభుత్వంకు అధికారం కల్పిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షన్లకు కోతలు పెట్టె కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెన్షనర్లతో పాటు,అఖిల భారత స్థాయిలో ఉద్యోగులు,ఉపాధ్యా యులు,ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు సంఘటితమై దేశ వ్యాప్తంగా సుదీర్ఘ ఉద్యమాన్ని సాగించాల్సిన పరిస్థితి రాకముందే ఈ పెన్షన్ సవరణ బిల్లును ఉపసంహరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ తరపున కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ చర్చావేదికలో సంధాన కర్తగా రిటైర్డ్ తహశీల్దార్ పి.సి.హన్మంత్ రెడ్డి ,పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంవిజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, జిల్లా,యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వలస కార్మికుల పిల్లలకు ఇంగ్లీషులో బోధన

**-కార్మికులు పిల్లలను పాఠశాలకు పంపించాలి**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 2 :** పలస కార్మికుల పిల్లలు తల్లిదండ్రులతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవకాశం ఉన్నందున వారికి ఇంగ్లీషులో బోధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్ధంపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతిలో చదువుతున్న సుమారు వంద మంది వలస కార్మికుల పిల్లలకు కలెక్టర్ పమేలా




సత్పతి స్కూల్ బ్యాగులు, డ్రాయింగ్ బుక్స్, క్రేయాన్స్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రత్యేక తరగతుల్లో 500 మందికి పైగా కార్మికుల పిల్లలకు బోధిస్తున్నామని తెలిపారు. ఈ విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, డ్రాయింగ్ బుక్స్, క్రయాన్స్, స్టేషనరీ అందించామని తెలిపారు. వారు పనిచేస్తున్న ఇండస్ట్రీల యజమానుల సహకారంతో విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు అందజేస్తామని అన్నారు. వీరందరికీ మధ్యాహ్న భోజనం అందజేస్తున్నామని అన్నారు. పిల్లలకు గణితంతో పాటు ఇంగ్లీష్ నేర్పించాలని ఆదేశించారు. కార్మికులు వారి పిల్లలను తప్పకుండా ఈ పాఠశాలలకు పంపించాలని కోరారు. కరీంనగర్ రూరల్ మండలంలో మొగ్ధంపూర్, బొమ్మకల్, చెర్లబూత్కూర్ ప్రభుత్వ పాఠశాలల్లో వలస కార్మికుల పిల్లలకు బోధిస్తున్నామని అన్నారు. కార్మికులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి,సెక్టోరియల్ అధికారి ఎంఈఓ రవీందర్, ప్రధానోపాధ్యాయురాలు పద్మ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# భారత రిటైర్డ్ జవాన్‌కు ఘన స్వాగతం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 02 :** ఎల్లారెడ్డి పేట నుండి నారాయణ పూర్ వరకు బైక్ ర్యాలీ తో అపూర్వ స్వాగతం పలికిన బంధు మిత్రులు,వివిధ పార్టీల నాయకులు. ఓపెన్ టాప్ జీప్ పై జాతీయ జెండాతో ప్రజలకు అభివాదం తెలుపుతూ స్వగ్రామానికి తరలిన జవాన్ పంతంగి రవి. దేశ రక్షణలో సైనికుడిగా చేరి సైన్యంలో వివిధ హోదాల్లో పనిచేసి రిటైర్డ్ అయి దేశ సరిహద్దు నుండి స్వగ్రామం ఎల్లారెడ్డి పేట మండలం నారాయణ పూర్ గ్రామానికి విచ్చేసిన సైనికుడు పంతంగి రవి కుమార్ కు ఎల్లారెడ్డి పేట,నారాయణ పూర్ గ్రామానికి చెందిన బంధు మిత్రులు, యువకులు,వివిధ పార్టీల నాయకులు ఘన స్వాగతం పలికారు. అనేక ఏళ్ల పాటు దేశ సేవ కు సైనికుడిగా పనిచేసి




పదవి విరమణతో గర్వంగా గ్రామానికి పంతంగి రవి కుమార్ కు పలువురు పూల మాలలతో ,గజ మాలతో అపూర్వ స్వాగతం పలికారు. ఓపెన్ టాప్ జీప్ పై జవాన్ రవి కుమార్ సతీ మణి,పిల్లలతో ఎల్లారెడ్డి పేట నుండి నారాయణ పూర్ వరకు బైక్ ర్యాలీ తో దేశభక్తి గీతాలతో డీజే సౌండ్స్, బాణాసంచాలు కలుస్తూ అనేకమంది ముందు నడుస్తుండగా దేశానికి సిపాయిగా సేవచేసి వచ్చిన రవి కుమార్ స్వగ్రామానికి తరలి వెళ్ళాడు. ఆయనకు సగౌరవంగా అరుదయిన రీతిలో పలువురు జరిపిన స్వాగతం పలువురు యువకుల్లో దేశభక్తి నీ నింపింది. సైనికుడి పట్ల గౌరవం చూపి అనేక మంది తమ దేశ భక్తిని



చాటు కొన్నారు. ఇదే కదా మన కొరకు కష్టపడుతున్న జవాన్ ల కొరకు ,కిసాన్ ల కు మనం ఇచ్చే గౌరవం. అందుకే కదా జై జవాన్ జై కిసాన్ అన్న నినాదం అందరి నోట ధ్వనిస్తోందిప్రతి ధ్వనినీ ఇ స్తుంది.

## బార్ అసోసియేషన్

# నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 2 :** ధర్మపురి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఇటీవలే ఎన్నుకున్నారు. బుధవారం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఆలుక వినోద్ కుమార్, ఉపాధ్యక్షునిగా బందెల రమేష్, ప్రధాన కార్యదర్శిగా మామిడాల శ్రీకాంత్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా గూడ జితేందర్ రెడ్డి, కోశాధికారి జజాల రమేష్, క్రీడ సంస్కృతిక కార్యదర్శి ఇంద్రకరణ్, గ్రంథాలయ కార్యదర్శి గా సుంకే రాజు, సీనియర్ కార్యవర్గ సభ్యులుగా గడ్డం సత్యనారాయణ రెడ్డి, అప్పాల నిరంజన్,కార్యవర్గ సభ్యులుగా కస్తూరి శరత్ కుమార్, ఒరగంటి చంద్రశేఖర్ లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాలకు చెందిన సీనియర్ న్యాయవాదులైన బెత్తేపు లక్ష్మణ్, మారిశెట్టి ప్రతాప్,కే వేంకటేశ్వర రావ్,ఎర్ర నర్సయ్య, దుమ్మేనా శ్రీనివాస్, రౌత్ రాజేష్, ఎజిపి ఇమ్మడి శ్రీనివాస్, గంగాధర్, కే గంగరాజం, కార్తీక్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించారు.

# రంజాన్ ముగిసిన రెండవ రోజు పరిస్థితి

రమాజాన్ మాసం ముగిసిన రెండవ రోజు నుండి పొద్దుటే సహరీ, నమాజులకు నిద్ర లేపిన గడియారపు అలారాలు మూగబోతుంటాయి, జనాలతో కళకళలాడిన మసీదులు మళ్లా వెల వెల బోతుంటాయి. చెడు తలంపులను, చెడు మాటలను నియంత్రించుకుంటూ.. అబద్ధమాడకుండా నోటిని, చెడు చూడకుండా కంటిని కాపాడుకుంటూ నైతికంగా, శాంతియుతంగా నెలంతా గడిపి రమజానైపోయిన రెండవ రోజు నుండి ఆ పవిత్ర వాతావరణం నుండి చాలా మంది బయటకు వచ్చి జైలు నుండి బయటకు వచ్చిన వ్యక్తిలా మరలా రోటిన్ లైఫ్ మొదలెడుతుంటారు. రమజాన్ నెలంటే కేవలం పుణ్యాలు సంపాదించుకునే నెల మాత్రమే కాదు ఖురాన్ కోరుకునే ఉత్తమోత్తమ వ్యక్తిత్వ నిర్మాణం పెంపొందించటమే రమజాన్ నెల ఉపవాసాల లక్ష్యం. సృష్టికర్త అయిన దేవుడు మనిషి చేసే ప్రతీ మంచీ-చెడు పనులపై గట్టి నిఘా పెట్టి ఉన్నాడన్న విషయాన్ని మేల్కొల్పటమే ఉపవాసాల ఉద్దేశం. నెలంతా ఉపవాసాలున్నప్పటికీ ఒకవేళ ఈ స్పృహ గనుక జాగృతం అవ్వకపోతే అలాంటి ఉపవాసాలు దేవుని దృష్టిలో కేవలం లంఖణాలతో సమానం. అలా ఆకలిదప్పులతో ఉండటం అల్లాహ్ కు కూడా అనవసరం. కాబట్టి రమజాన్ రెండవరోజు నుండి వచ్చే సంవత్సరం రమజాన్ వరకు ఈ స్పృహతో నడుచుకున్నప్పుడే నెలంతా ఉపవాసాలు పాటించినదానికి సార్థకత లభిస్తుంది. తగిన పుణ్యం కూడా వస్తుంది. ఉపవాసాల నెల రమజాన్ పండుగతో ముగిసినప్పటికీ.. ఉపవాసాల నెలలో అందరూ పాటించిన ఖురాన్ కోరుకునే ఉత్తమ వ్యక్తిత్వ విలువల్ని



కొనసాగించటం అన్న ప్రక్రియ మటుకు ప్రారంభమయ్యేది రమజానైపోయిన రెండవరోజు నుండే! కాబట్టి రమజానైపోయిన రెండవరోజు నుండి మళ్లా రమజాన్ వరకు ఉపవాసాలు ఉండకపోయిన ప్పటికీ.. ఆ ముప్పై రోజులు పొందిన తర్ఫీదును కంటిన్యూ చెయ్యాల్సిందే. ఖురాన్ కోరుకునే ఉత్తమ వ్యక్తిత్వ నిర్మాణం కొరకు పాటుపడుతూ, ఉపవాసాల లక్ష్యాన్ని నెరవేర్చాల్సిందే.



వ్యాసకర్త....
**ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్**
**మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ అధ్యక్షుడు..హిర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ.. ప్రిన్సిపాల్ మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ రేకుర్తి కరీంనగర్.**